RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS
NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :101 | హైదరాబాద్ | సోమవారం, మే 19, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# గుల్జార్ హౌజ్ దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి

### 17 మంది మరణించటం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం

### కుటుంబ సభ్యులకు సానుభూతి

### మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియో

### అన్ని విధాలా ఆదుకుంటామంటూ హామీ

గుల్జార్ హౌజ్ : గుల్జార్ హౌజ్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్?లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు. సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్?, ఐజీ నాగిరెడ్డిని ఫోన్ లో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. అక్కడున్న బాధిత కుటుంబీకులతో ముఖ్యమంత్రి నేరుగా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరఫున తప్పకుండా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. మృతుల



కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఫైర్? సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్? టీమ్? తమ శక్తి యుక్తులు ప్రదర్శించిందన్నారు.

# తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు



తిరుపతి: తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.




# హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు








హైదరాబాద్, మే 18 :: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉప యోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులు తదితర అంశాలపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్ లను కూడా రాసారు. 107 దేశాల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు నేడు బంజారా హిల్స్ లోని తెలంగాణా ఇంటిగ్రేటెడ్ కమండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి, రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. బంజారాహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ లకు పోలీస్ అశ్విక దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిఫ్పర్ డాగ్ స్క్వాడ్ లతో పోలీస్ శాఖ స్వాగతం పలికింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఈ కాంటెస్టర్లకు పోలీస్ శాఖ అమలు చేతున్న పలు విధానాలు, అవి పనిచేసే విధానంపై ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రంలో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వివరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగం లో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీ ని వాడుతున్నామని, లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సెఫిటీ టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది , ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. దీని అనంతరం, తెలంగాణా పండగలు, సంస్కృతీ, సంప్రదాయాలను కళ్ళ ముందించేలా శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళం లను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు. సెల్ఫీలను దిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన ఆధినిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్ లు, తక్షణమే స్పందించే వ్యవస్థను మిస్ వరల్డ్ కాంటెస్టర్లు స్వయంగా పరిశీలించారు. జీవక్న ప్రమాణాలు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతా చర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తాయో తెలంగాణా పోలీస్ ను ఉదాహరణ చెప్పవచ్చని మిస్ వరల్డ్ కాంటెస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. అనంతరం, మరే రాష్ట్రంలో లేని విధంగా, ట్రాఫిక్ నియంత్రణా చర్యలకు సేవలందిస్తున్న ట్రాన్స్ జెండర్లతో కలసి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు ఫోటో దిగారు,

సంపాదకీయం

# వెనక్కి తగ్గిన అమెరికా - చైనా

వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది. ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది. ఈ సలహా యంత్రాంగంలో చైనా తరఫున ఆ దేశ ఉపప్రధాని హె లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది. గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా%-%చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి. అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి. చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి. వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి. ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది. ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి. ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు. అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, మున్ముందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం. నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు. సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. మున్ముందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

# అణ్వస్త్రాలు.. అట్టకత్తులు కావు!



పహల్గాం మారణహోమం అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్ అనాలోచితంగా అణ్వస్త్రాల ప్రస్తావన తెరపైకి తేవడం కూడా తెలిసిందే. పాకిస్థాన్ అణ్వస్త్రాల ప్రస్తావన తేవడం చాలా ఆశ్చర్యం, ఆందోళన కలిగించవలసిన విషయం. పాకిస్థాన్, భారత్ వద్ద అణ్వస్త్రాలున్న సంగతి ప్రపంచానికి తెలుసు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అణ్వాయుధాల ప్రస్తావన తేవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అణ్వస్త్రాలున్న రెండు పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ ఆ ఆయుధాల ప్రస్తావన తేవటం అంటే ఆ ఆయుధాలను వాడతామని చెప్పటమే కదా! అటువంటి ఆలోచనే విస్మయం కలిగించే విషయం. ఇది అత్యంత బాధ్యతారహితమైన ఆలోచన. ఎందుకంటే అణ్వాయుధాలను ప్రయోగించి యుద్ధం చేస్తే గెలిచేవారు ఉండరు. యుద్ధాలు గెలవాలనే చేస్తారు ఎవరైనా. యుద్ధం ద్వారా ఏ సమస్యా పరిష్కారం కాలేదు చరిత్రలో. యుద్ధంలో గెలుపు మరో కొత్త సమస్యకు పురుడు పొయ్యటం మనకు తెలుసు. అయినా యుద్ధం చెయ్యటం మానుకోలేకపోతున్నాడు మనిషి. అణ్వాయుధాలను వాడితే గెలుపు అనేది ఉండదు. మనకు పాకిస్థాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో విజ్ఞులైన నమస్తే తెలంగాణ పాఠకులకు, సామాన్య ప్రజలకు అణ్వాయుధాల మీద అవగాహన కలిగించటమే ఈ వ్యాసం ఉద్దేశం. అణ్వస్త్రాల గురించి తెలుసుకోవాలంటే ముందు ఎన్‌పీటీ అనే దాన్ని గురించి అర్థం చేసుకోవాలి. అణ్వస్త్రాల విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఇది అత్యంత కీలకమైన అంశం. ఎన్‌పీటీ అంటే న్యూక్లియర్ నాన్ ప్రొలిఫరేషన్ ట్రీటీ. అంటే అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధక ఒప్పందం. అణ్వస్త్రాలకు సంబంధించిన సాహిత్యం అంతా ఆంగ్లంలో ఉన్నది. పదజాలం కూడా ఎక్కువగా ఆంగ్లంలోనే ఉంది. వీలైనంత వరకు తెలుగులోకి మార్చి చెప్తాను. ఎన్‌పీటీ అనేది చాలా మంది విని ఉంటారు, అందులో ఏముందో లోతుగా తెలియకపోయినా. ఇక్కడ ఎన్‌పీటీని లోతుగా పరిశీలిద్దాం. 1968లో ఈ ఎన్‌పీటీ ఒప్పందానికి ప్రపంచదేశాలు సంతకం చేసి ఆమోదం తెలిపే ప్రక్రియ మొదలైంది. ఈ ఒప్పందం 1970 మార్చి 5వ తేదీన అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం 1967 జనవరి 1కి ముందు అణు విస్ఫోటనం చేసిన దేశాలు అణ్వస్త్ర దేశాలుగా గుర్తింపు పొందాయి. వాటిని న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అంటే అణ్వస్త్రాలు కలిగిన రాజ్యాలు అంటారు. మిగిలిన దేశాలను నాన్ న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అనగా అణ్వస్త్రాలు లేని రాజ్యాలుగా పరిగణిస్తారు. మిగతా దేశాలు ఏవైనా 1967 తర్వాత అణ్వస్త్రాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఆ దేశాలను ఈ ఒప్పందం అణ్వస్త్రాలు ఉన్న దేశాలుగా గుర్తించదు. భారత్, పాకిస్థాన్ లాంటి దేశాలు ఈ కోవకే వస్తాయి. ఇదో రకమైన న్యూక్లియర్ ఫ్యూడలిజం. న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అన్న గుర్తింపు పొందిన దేశాలు ఐదు మాత్రమే. అవి అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా. విచిత్రం ఏమంటే ఈ ఐదు దేశాలు ఐరాసలోని అతి కీలకమైన భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలే. ఎందుకు విచిత్రమో కొద్దిసేపు తర్వాత వివరిస్తాను. 1967 తర్వాత అణు విస్ఫోటనం చేసిన దేశాలను అణ్వస్త్ర దేశాలుగా ఈ ఎన్‌పీటీ ఒప్పందం గుర్తించదు. అణ్వస్త్రాలకు సంబంధించి అత్యంత కీలకమైన ఒడంబడిక పత్రం ఇది. ఈ ఒప్పందానికి దాదాపు 200 దేశాలు సంతకాలు చేశాయి. అంటే ఒప్పంద నియమాలను పాటించటానికి అంగీకరించాయి. 1970 తర్వాత అణు విస్ఫోటనం చేసి అణ్వాయుధాలు తయారు చేసినట్టు గుర్తింపు పొందిన దేశాలు కొన్ని ఉన్నాయి. అటువంటి దేశాల్లో భారత్, పాకిస్థాన్ ముఖ్యమైనవి. భారత్ పాకిస్థాన్ ఎన్‌పీటీ ఒప్పందాన్ని వ్యతిరేకించాయి. ఎందుకంటే 1970 తర్వాత విస్ఫోటనం చేసిన దేశాలను అణ్వస్త్ర దేశాలుగా ఈ ఒప్పందం గుర్తించదు. అలా గుర్తింపు పొందిన ఐదు దేశాలకు ఉండే సదుపాయాలు, మినహాయింపులు ఈ దేశాలకు ఉండవు. అందుకే ఎన్‌పీటీ వివక్షతో కూడుకున్న ఒప్పంద పత్రం అని ముఖ్యంగా భారత్ వాదన. ఎన్‌పీటీ ఒప్పందం మీద సంతకం చెయ్యటమంటే మనకున్న అణ్వస్త్రాలను నిర్వీర్యం చేసి మన ఆయుధాగారాలను అంతర్జాతీయ పరిశీలనకు తెరిచి ఉంచాలి. ఈ నిబంధన అణ్వస్త్ర దేశాలుగా గుర్తింపు పొందిన ఐదు దేశాలకు వర్తించదు. 1967కి ముందు విస్ఫోటనం చేసిన దానికి ఉన్న పవిత్రత ఏమిటీ, ఆ తర్వాత విస్ఫోటనం జరిపిన దేశాలు చేసిన పాపం ఏమిటనేది ఈ ఒడంబడికకు ఉన్న ముఖ్యమైన బలహీనత. కడుపునిండా చద్దన్నం తిన్న అమ్మకు ఇతరుల ఆకలి ఏమి తెలుస్తుందన్న సామెత గుర్తుకు వస్తుంది ఈ ఒడంబడిక పదజాలం చూస్తుంటే. అణ్వస్త్రాలు కలిగిన ఐదు దేశాలను ఇంతకుముందు విచిత్రం అనుకున్నాం కదా. ఎందుకు విచిత్రం అంటే భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు ఐరాస ఆశయాల సాధనలో ముఖ్య భూమిక పోషించాలి. ఏమిటి ఆ ముఖ్య భూమిక అంటే? సభ్యదేశాల మధ్య యుద్ధాలను నిరోధించటం, శాంతిని స్థాపించటం. కోల్డ్‌వార్ యుగంలో నాటో అన్న పేరుతో అమెరికా ఒకవైపు, వార్సా ప్యాక్ట్ అన్న పేరుతో అలనాటి సోవియెట్ యూనియన్ మరోవైపు ప్రపంచాన్ని అల్లకల్లోలానికి గురిచేశాయి. తద్వారా అనేక దేశాలు ఆయుధాలు ఏర్పాటు చేసుకునే పోటీ వాతావరణానికి శ్రీకారం చుట్టాయి. దెయ్యాలు వేదాలు వల్లించటం అంటే ఇదే కదా! ఎన్‌పీటీలో మూడు ముఖ్యమైన అంశాలున్నాయి. అవి: ఆయుధాల వ్యాప్తిని అరికట్టడం, నిరాయుధీకరణ, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల కోసం వాడుకోవటం. ఒడంబడికలో ఉన్న ఆశయాలేవీ నెరవేరలేదు 55 ఏండ్ల తర్వాత కూడా. అంటే మన దేశంలో వరకట్న నిరోధక చట్టం లాంటిది ఈ ఎన్‌పీటీ ఒడంబడిక! భారత్, పాకిస్థాన్ ఈ ఒడంబడికను అంగీకరించలేదు గనుక ఇందులోని నిబంధనలు ఈ దేశాలకు వర్తించవు. అయితే ఇక్కడ ముఖ్యంగా గమనించవలసినది ఏమంటే అణ్వస్త్రాలు భద్రత కోసం కన్నా కూడా భయం కలిగించటానికి ఏర్పాటు చేసుకోవటమనే విషయం. నా వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయి. నా జోలికి వచ్చావంటే జాగ్రత్త అనేది ఇక్కడ సూత్రం. అంటే, ఇవి నాకు బలాన్నివ్వవు. కానీ, నేనంటే భయాన్ని కొల్పుతాయన్నమాట. మరి రెండు పొరుగు దేశాలైన భారత్-పాకిస్థాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నప్పుడు ఒకరిని చూసి మరొకరు జాగ్రత్తగా ఉండాలి కదా! కానీ, పాకిస్థాన్ పసి పిల్లాడి మాదిరిగా మా దగ్గర అణ్వాయుధాలు ఉన్నవని అదేపనిగా అరవటం దేనికి సంకేతం? మేము ఆ ఆయుధాలను వాడటానికి వెనకాడమని చెప్పటమే కదా! మరి భారత్ వద్ద కూడా ఉన్నవి కదా! పాకిస్థాన్ కంటే భారత్ వద్దే ఎక్కువ ఉంటాయి కదా అణ్వాయుధాలు. మరి భారత్‌ను బెదిరించటం ఏమిటి? ఇక్కడ గమనించవలసిన మరో ముఖ్యమైన విషయం ఏమంటే భారత్ ఎప్పుడూ అణ్వస్త్రాల ప్రస్తావన తీసుకురాదు. అందరూ అంగీకరించే విషయాన్ని నిరూపించవలసిన అవసరం ఏమున్నది? ఇక్కడ అణ్వాయుధాల పట్ల భారత్ వైఖరిని గురించి తెలుసుకోవాలి. ఈ విషయంలో భారత్ ఒక స్వీయ నియంత్రణ సిద్ధాంతాన్ని (న్యూక్లియర్ డాక్ట్రిన్) ఏర్పాటుచేసుకున్నది. అందులోని ముఖ్యమైన అంశం నాన్ ఫస్ట్ యూజ్. అంటే, మొదటగా మేము అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించబోమనేది భారత్ విధానం. ఎవరైనా మా మీద ప్రయోగిస్తే తిరిగి మా అణ్వాయుధాలను ప్రయోగించటానికి వెనుకాడం. కానీ, మేము మాత్రం మొదటగా ప్రయోగించబోమనేది మొదటి సూత్రం. రెండవది అణ్వస్త్రాలు లేని దేశం మీద అణ్వస్త్రాలను ప్రయోగించం అనేది. ఇంతకు మించిన స్వీయ నియంత్రణ ఏముంటుంది? ఇది అత్యంత బాధ్యతాయుతమైన అణు ప్రవర్తన అనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. మన అణ్వస్త్ర ధర్మాన్ని రూపొందించింది కె.సుబ్రహ్మణ్యన్ అనే అణ్వస్త్ర వ్యూహకర్త. ఆయన కుమారుడే నేటి మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్! ఒక్క మాటలో చెప్పాలంటే ఏ దేశానికైనా అణ్వాయుధాలు ఇతరులు మనజోలికి రాకుండా భయపెట్టే సాధనమే గానీ మనకు భద్రత కల్పించే వ్యవస్థ కాదు. దీన్నే దౌత్య భాషలో డిటరెన్స్ అంటారు. అంటే మనకు ఉత్సాహాన్ని పెంచేదానికన్నా ఇతరులను నిరుత్సాహపరచటం అన్న మాట. కానీ, పాకిస్థాన్ ఈ డిటరెన్స్ అన్న మాటను అర్థం చేసుకోకుండా కోతికి కొబ్బరికాయ దొరికినట్టు, పిచ్చోడి చేతిలో రాయి అన్నట్టు మాటిమాటికీ భారత్‌ను అణ్వస్త్రాలతో బెదిరించటం హాస్యాస్పదంగా ఉన్నది. భారత్ దగ్గర ఉన్న అణ్వాయుధాలు దీపావళి పండుగ చేసుకోవటానికి కాదు గదా! ఇక్కడ వాస్తవం ఏమంటే అణ్వస్త్రాలు ఎవరు ముందువాడినా, ఎవరు తర్వాత వాడినా, ఎవరూ మిగిలి ఉండరు. అణ్వస్త్రాలు 1945లో మొదటిసారి జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి మీద ప్రయోగించినప్పుడు, అవి చాలా పరిమిత శక్తి కలిగిన ఆటంబాంబులు. 1945లో వాడిన 'చిన్న బాలుడు', 'దొడ్డ మనిషి' అన్న పేర్లు ఉన్న ఆటం బాంబుల విధ్వంసం హిరోషిమా నాగసాకి నగరాలు వాటి చుట్టుపక్కల ప్రాంతాలకు పరిమితమైనది. కానీ, 1945 తర్వాతి కాలంలో అణ్వస్త్రాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినది. నేటి అణ్వస్త్రాలు'చిన్న బాలుడు, దొడ్డ మనిషి' కన్నా చాలా శక్తివంతమైన ఆయుధాలు. ఈ ఆయుధాలను ప్రయోగిస్తే గెలిచేవారుండరు. ఇరువైపులా ఊహించలేనంత వినాశనమే. మ్యూచువల్లి అష్యూర్డ్ డిస్ట్రక్షన్ (%హీూణ%) అంటారు న్యూక్లియర్ పరిభాషలో. అంతటి వినాశన శక్తి కలిగిన ఆయుధాలు మావద్ద ఉన్నవని పాకిస్థాన్ అదే పనిగా అరవటం తాటాకు చప్పుడా లేక తెగింపునకు నిదర్శనమా? ఇటువంటి బాధ్యతా రాహిత్య ప్రవర్తనను ప్రపంచం ముక్తకంఠంతో ఖండించాలి. ఈ విషయం మీద నెలకొన్న నిశ్శబ్దాన్ని చూస్తుంటే ముక్తకంఠంతో పాకిస్థాన్‌ను ఖండించటానికి ప్రపంచం సిద్ధమా? అనేది సందేహమే. అది నిజంగా ప్రపంచం మొత్తానికి పట్టిన దురదృష్టం. ఏ దేశానికైనా అణ్వాయుధాలు ఇతరులు మన జోలికి రాకుండా భయపెట్టే సాధనమే గానీ మనకు భద్రత కల్పించే వ్యవస్థ కాదు. దీన్నే దౌత్య భాషలో డిటరెన్స్ అంటారు. అంటే మనకు ఉత్సాహాన్ని పెంచేదానికన్నా ఇతరులను నిరుత్సాహపరచటం అన్న మాట. కానీ, పాకిస్థాన్ ఈ మాటను అర్థం చేసుకోకుండా పిచ్చోడి చేతిలో రాయి అన్నట్టు మాటిమాటికీ భారత్‌ను అణ్వస్త్రాలతో బెదిరించటం హాస్యాస్పదం.

# మళ్లీ చైనా 'నామకరణోత్సవం'

కయ్యానికి కాలుదువ్వటం, గిల్లికజ్జాలకు దిగటం చైనాకు అలవాటైన విద్య. అందులో భాగంగానే మన అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాలకు మాండరిన్ పేర్లు తగిలించి మళ్లీ పేచీకి దిగింది. తమ దేశంలో పేర్లు మార్చుకుంటే అది అంతర్గత వ్యవహారమవుతుంది. దాని వెనక ఏ సెంటిమెంటువున్నదో బయటివారికి అనవసరం. కానీ పొరుగు ప్రాంతాలకు కొత్త పేర్లు ఆలోచించే భారాన్ని ఎందుకు నెత్తినేసుకున్నట్టు? ఏదైనా ప్రాంతాన్ని సొంతం చేసుకునేముందు ఆ ప్రాంతానికి తమదైన పేరు తగిలిస్తే సరిపోతుందని చైనా నేతలు భావిస్తున్నట్టున్నారు. సంబంధాలు మెరుగుపడతాయనుకున్న ప్రతిసారీ కొత్త పేచీకి దిగటం చైనాకు రివాజైంది. 2020లో గల్వాన్ లోయలో అకారణంగా ఘర్షణ లకు దిగి మన జవాన్లు 20మందిని బలితీసుకుంది. తాను కూడా మన జవాన్ల చేతుల్లో భారీ నష్టం చవిచూసింది. చర్చోపచర్చల తర్వాత ఇప్పుడిప్పుడే సంబంధాలు మెరుగవుతు న్నాయి. మానస సరోవర యాత్రకు మన యాత్రికులను అనుమతిస్తామని నాలుగేళ్ల తర్వాత ఇటీ వలే చైనా ప్రకటించింది. ఈలోగానే హఠాత్తుగా ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చింది. అరుణాచల్‌పై ఏదోరకంగా ఆధిప త్యాన్ని చాటుకునే ప్రయత్నం చేయటం, దాన్ని 'వివాదాస్పద ప్రాంతం'గా అభివర్ణించటం చైనా ఎప్పుడూ మానుకోలేదు. ఇరు దేశాల మధ్యా సుహృద్భావ సంబంధాలు ఏర్పడి అయిదు దశాబ్దాల వుతోంది. శిఖరాగ్ర సమావేశాలు జరగటం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదరటం, ఇరువైపులా పౌరులు రాకపోకలు సాగించటం వంటివన్నీ కొనసాగుతున్నాయి. కానీ మన అధినేతలెవరైనా అరుణాచల్ వెళ్లినప్పుడల్లా మతిభ్రమించినట్టు గొడవకు దిగటం అలవాటైంది. గగనతలాన్ని అతిక్రమించి అరుణాచల్‌లోకి చైనా యుద్ధ విమానాలు చొచ్చుకురావటం కూడా షరా మామూలే. ఈ చిత్ర విచిత్ర విన్యాసాల్లో భాగమే అరుణాచల్‌లోని ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం. మొదటగా 2017లో దీన్ని ప్రారంభించింది. అటు తర్వాత 2021నుంచి వరసగా ఇదే పని చేస్తోంది. మళ్లీ తాజాగా మరోసారి తన పైత్యాన్ని ప్రదర్శించింది. 2017లో మొత్తం ఆరు ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టింది. ఇంచుమించు ఆ రాష్ట్రం నలుదిక్కులావున్న ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. 2021లో 15 జనావాస ప్రాంతాలూ, నాలుగు పర్వతాలూ, రెండు నదులూ, ఒక పర్వతప్రాంత మార్గమూ ఎంపిక చేసుకుని మాండరిన్ పేర్లు పెట్టింది. 2023లో 11, ఆ మరుసటేడాది 30 ప్రాంతాలు ఎంపిక చేసుకుని పేర్లు మార్చింది. తాజాగా 27 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఇందులో రెండు భూభాగాలూ, రెండు జనావాస ప్రాంతాలూ, అయిదు పర్వత శిఖరాలూ, రెండు నదులతోసహా అనేకం ఉన్నాయి. ఈసారి అదనపు విశేషం ఏమంటే... వీటిని పాలనాపరమైన సబ్ డివిజన్లుగా విభజించి ఏవి ఏ పరిధిలోకొస్తాయో ఏకరువు పెట్టింది. పైకి చూడటానికి ఇదంతా తెలివితక్కువతనంగా, పనికిమాలిన చర్యగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తులో ఆ ప్రాంతాలు తనవేనని దబాయించటానికే ఇంత శ్రమ తీసుకుంటున్నదని వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులంటారు. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో దీవులకు కూడా ముందు ఈ మాదిరిగానే పేర్లు తగిలించి, అటుతర్వాత అవి ఎప్పటినుంచో తమవని పేచీకి దిగింది. జపాన్‌తోనూ సెంకాకు దీవుల విషయంలో ఇదే మాదిరిగా గొడవ ప్రారంభించింది. అరుణాచల్‌లో దాదాపు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తనదిగా చెప్పుకోవటం చైనాకు ఎప్పటినుంచో అలవాటు. మన దేశం బ్రిటిష్ వలసపాలకుల ఏలుబడిలోవుండగా 1914లో సిమ్లాలో భారత్, టిబెట్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా ఉనికిలోకొచ్చిన మెక్‌మెహన్ రేఖ రెండు ప్రాంతాలనూ విభజిస్తుంది. ఆ సమయంలో చర్చల్లో పాల్గొన్న చైనా ప్రతినిధి ఇందుకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించాడు. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చు కునే స్వాతంత్ర్యం టిబెట్‌కు లేదని వాదించాడు. 1949లో అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకొచ్చాక వారు కూడా ఈ వాదననే తలకెత్తుకున్నారు. చారిత్రకంగా అరుణాచల్... టిబెట్‌లో అంతర్భాగమని చెబుతూ అందుకు తవాంగ్, లాసాల్లోని బౌద్ధారామాల మధ్య ఉన్న సంబంధాలను ఏకరువు పెడుతోంది. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా భావిస్తూ తనదైన మాండరిన్‌లో జంగ్నాన్ అనటం, అక్కడివారికి విడి వీసాలు జారీచేయటం కూడా పాత ధోరణే. ఒకపక్క వాస్తవాధీనరేఖ వద్ద అయిదేళ్ల క్రితం జరిగిన ఘర్షణలపై చర్చలు సాగుతూ, ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థితులు ఏర్పడుతుండగా మళ్లీ పేర్ల జోలికి పోవటంలో మతలబువుంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చైనా అందించిన ఆయుధ సామగ్రి సంగతి వెల్లడైంది.

# పార్టీ పటిష్ట పరిచేందుకు కృషి చేయాలి:సూరంశెట్టి కిషోర్



మధిర మే 18 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్మాణంలో భాగంగా తెలంగాణ పిసిసి పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ మరియు ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మండల పరిధిలోని డి క్లస్టర్ లో దెందుకూరు, ఖమ్మంపాడు, చిలుకూరు గ్రామాల్లో నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికయ్యే అధ్యక్షులు అందరూ పార్టీని పటిష్టపరుస్తూ, పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జిలు నిడమానూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ, ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ మొవ్వా వెంకయ్య బాబు, చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు, రావిరాల సత్యనారాయణ, ఐతం ప్రసాద్, పగిడిపల్లి డేవిడ్, నన్నేబోయిన గంగరాజు, అద్దంకి ప్రసాద్, తుమ్మల శ్రీను, జానపాటి శ్రీనివాసరావు, జడ రాంబాబు, ఇమ్మడి సాంబయ్య, బండారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మేలు చేస్తున్న గాంధీజీ ఉచిత పాత బట్టల కేంద్రం



మధిర మే 18 (వుదయం ప్రతినిధి) మధిర అజద్ రోడ్డు లో సామాజిక సేవకులు ఆరోగ్య పరివేక్షకులు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య తన గృహములో నడుపుతున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ఓల్డ్ క్లాత్ బ్యాంక్ గత 15సంవత్సరాలనుండి నడుపుతున్నారు. ప్రతి ఆదివారం అనేక మంది వితరణ చేసిన వస్త్రాలను నిరుపేద కుటుంబాలకు పంచి పెడుతున్నరు. ఆదివారం అనేక కుటుంబాలకు ఉచిత బట్టలు పంపిణి చేశారు.బట్టలను వితరణ చేసిన మధిర డివిజన్ ప్రముఖులు, పాత్రి కేయమిత్రులు యడవల్లి శ్రీధర్. నీరుకొండ మురళి, ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు చలువాది కృష్ణ మూర్తి, కాజా కృష్ణ మూర్తి, టైపిస్ట్ రమేష్, ప్రముఖ కమ్మజన సంఘ%శ్రీ% సభ్యులు రైతు సోదరులు మామిళ్ళ పల్లి కిషోర్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి చిదిరాల సత్యనారాయణ కుమారులు కేమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్, ప్రముఖ కిరాణా వ్యాపారి మిట్టపల్లి శ్రీనివాస రావు, మహబూబాబాధ్ జిల్లా మాజీ విశ్రాంత అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వడ్లకుంట భాస్కర్ రావు, అనేక అజ్ఞాతదాతలు ఎందరో సహృదయంతో దానం చేసిన బట్టలను నిరుపేదలకు అభాగ్యాలకు కొండయ్య అవకాశం వున్నపుడు అవసరం వున్న వారికీ పంచి పెట్టి మానవత్వం చాటు తున్నారు.బట్టలు దానం చేసిన దాతలకు కొండయ్య కృతజ్ఞతలు తెలుపారు .

# ప్రశాంతి హిల్స్ సమస్యలను

## పరిష్కరించిన కోలన్ శ్రీనివాస్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, మే 18,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ ప్రశాంతి హిల్స్ అపార్ట్మెంట్ నివాసితులు గత 4 సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎంతోమంది అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్యకు పరిష్కారం జరగలేదు. ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి తానే స్వయంగా దగ్గరుండి సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త డ్రైనేజ్ పైపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంతి హిల్స్ వాసులు అభినందన సభను ఏర్పాటు చేసి కొలన్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ కాలనీవాసులు మాట్లాడుతూ మేము గత 4 సంవత్సరాలుగా ఎందరో అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసిన ఏ ఒక్కరూ మా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఆసక్తి చూపలేదు. కె ఎస్ ఆర్ వచ్చి దగ్గరుండి సమస్యలను పరిశీలించి ఇంత తొందరగా మా సమస్యలకు పరిష్కారాలను చూపారని తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా అందరికీ నేనుంటాను అని కె ఎస్ అర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్ గుప్తా, నారాయణ రెడ్డి, రామచంద్ర నాయక్, లింగాల గంగాధర్, మౌలేశ్వరరావు, మేకల బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, ప్రశాంత్ రెడ్డి,గౌస్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), శివ నాగరాజు యాదవ్, బి శ్రీనివాస్, ప్రశాంతి హిల్స్ నివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులో విద్యార్థుల ప్రతిభ అద్భుతం

## మండల విద్యాధికారి బాలాజీ




నారాయణపేట టౌన్ మే 18(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వఆదేశానుసారంగా మే 4 వ తేదీ నుండి 18 వరకు 15 రోజులు యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని వేసవి సెలవులు వృధా చేయకుండా చదువు సమానంగా కళ లు నేర్చుకున్న అందుకు వారిని అభినందించారు. సంస్కృతి సాంప్రదాయాలు భవిష్య తరాలకు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తరగతి గదులలో సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులు చిత్రలేఖన కథలు నీతి కథలు యోగ క్రీడలు డాన్స్ రంగు కాగితాలతో వివిధ ఆకారాలను విద్యార్థులు తయారు చేయడం వారి ప్రతిభకు అద్భుతమన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం, వాటి వల్ల మోసము వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విజయ,హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్,రఘురాం రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ పాన్ కేఫ్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్, మే 18,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మంజీరా వాటర్ ట్యాంక్ ఆపోజిట్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసి కృష్ణ (కిట్టు) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "నిజాంపేట్ పాన్ కేఫ్" ను ఎన్ ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిజాంపేట్ పాన్ కేఫ్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణలో భాగస్వాములు కావాలి : ఆగస్త్య మహారాజ్



జన్నారం, మే 18(వుదయం విలేకరి) గోవుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం కామధేనువు గో సంరక్షణ గోశాల నిర్వాహకులు అగస్త్య మహారాజ్ కోరారు.గోవులను కాపాడాలని కోరుతూ ఆయన చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం జన్నారం మండల కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా గో సంరక్షణపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.గోవులను కాపాడుకుంటేనే అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.గో సంరక్షణకు ప్రభుత్వాలు కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.గో సంరక్షణ కోసం తాను కేదార్ నాథ్ వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నానని వివరించారు.అగస్త్య మహారాజుకు బిజెపి జిల్లా నాయకులు గోలి చందు,స్థానికులు శివరామకృష్ణ, బండారు శ్రీనివాస్ తదితరులు స్వాగతం పలికి పండ్లను,ఫలహారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



జన్నారం, మే 18(వుదయం విలేఖరి) జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన సుల్వ వెంకట రాజం ఇటీవల ఆనారోగ్యంతో మరణించాడు.నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట రాజం కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకొని ఆదివారం పీ సీ ఆర్ పౌండెషన్ ఆధ్వర్యంలో వెంకట రాజం కుమారుడు రాజు కు 50 కేజీల బియ్యం బ్యాగులను పౌండేషన్ వ్యవస్థపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమం లో పౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, భాస్కర్ గౌడ్, కుమార్, సత్తన్న, దాసు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్లో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మరికల్ మండల మే 18(వుదయం విలేఖరి) కేంద్రంలో ఆదివారం ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర బైక్ మీద వెళ్తన్న టిప్పర్ ఢీకొనడంతో తలపై గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు వివరాలు ఇలా ఉన్నాయి ధన్వాడ మండలం కంసానిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి నారాయణ గా గుర్తించారు మరికల్ ఎస్సై రాము కేసు నమోదు చేసుకుని పోస్టుమార నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ మధ్యంతర శిక్షణ పై సన్నాహక సమావేశం



మధిర మే 18 (వుదయం ప్రతినిధి) ఈ నెల 20 నుండి 24 వరకు 5 రోజుల పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ మధిర నందు జరగబోయే ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణపై రిసోర్స్ పర్సన్స్ తో సన్నాహక సమావేశం నిర్వహించిన మధిర మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ ట్రైనింగ్ కి వచ్చే ఉపాధ్యాయులు పాఠశాలలో తాము బోధించే పాఠ్యపుస్తకాలను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమ సమయం ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రైనింగ్ కి వచ్చే ఉపాధ్యాయులందరికీ మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేయనున్నారని తెలిపారు.ఈ సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్స్ ఎండి,జమీర్, ఎండి.రఫీ, పిల్లి నరసింహారావు, జే విశ్వనాథం, మహేందర్,మహమూద్, రాజు, స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలి

## జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు



నారాయణపేట టౌన్ మే 18(వుదయం ప్రతినిధి) రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని ఏఐయు కె ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సింహులు డిమాండ్ చేశారు. దేశములో నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జరుగు రైతు, కార్మిక సంఘాల నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోస్గి, గుండు మాల్, మద్దూర్ మండలంలోని గ్రామాల్లో విస్తృతంగా కరపత్రాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా సహాయం కార్యదర్శి కొండ నర్సిములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉషప్ప మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వము తీసుకవస్తున్న రైతు వ్యతిరేకమైన నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతూ ధరలగ్యారంటీ చట్టం అమలు చేయాలి, ఉపాధి హామీ కూలీలకు కుటంబానికి 200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలికి కొలతలతో సంబంధం లేకుండా 600రూపాయలు ఇవ్వాలని నారాయణపేట్ జిల్లా కోస్గి, గుండు మాల్, మద్దూర్ మండలంలో అఖిలభారత ఐక్య రైతు సంఘము ఆధ్వర్యములో మే 20 న జరిగే నిరసన కార్యక్రమాలను, జులై 9న జరుగు దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ ) వ్యవసాయ కార్మిక సంఘము నాయకులు సాయప్ప గ్రామ రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకర బోయిన మొగిలి



కొత్తగూడ మే 18(వుదయం ప్రతినిధి ):అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి లు ఆరోపించారు. ఆదివారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నేడు అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కొత్తగూడ గంగారం మండలాలకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. ఏజెన్సీ మండలాల్లో బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఈ రెండు మండలాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాల్ని చేపట్టారని,ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంన్నర కాలంలోనే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసుకుంటూ వస్తున్నామని అన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాసిరకం పనులు జరగడంలేదని ,పనులపై అనుక్షణం అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతాఉంటే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకనే మా ప్రభుత్వంపై, మా నాయకత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి అభివృద్ధి పని వెనక క్వాలిటీ ఇన్స్పెక్టర్ ఉంటాడన్న విషయాన్ని బిఆర్ఎస్ మరిచిపోయిందని విమర్శించారు.సిఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో మా పార్టీ వారైనా,ఇతర పార్టీ వారైనా పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులను వెలికి తీసి చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకానీ వాస్తవాలు ఏంటో వాస్తవంగా తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలు మాపై చేయడం సరికాదని, గ్రామాల అభివృద్ధికి ప్రతిపక్షంగా కాకుండా సహకారంగా ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసీసీ జనరల్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి ,డీసీసీ జనరల్ సెక్రటరీ రూప్ సింగ్, డీసీసీ సభ్యులు లావణ్య వెంకన్న, మండల అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్,మండల ఉపాధ్యక్షులు బిట్ల శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య ,జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్, ఓబీసీ జనరల్ సెక్రటరీ వల్లపు రంజిత్, మండల నాయకులు హలావత్ సురేష్,సోలం వెంకన్న,గుమ్మడి సమ్మయ్య ,బోడ ఈర్య,దేశ్య నాయక్,చొప్పరి కుమారస్వామి,,యూత్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి కిరణ్ కూమార్,కృష్ణ,శ్రీను,,సందీప్, తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 18,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 4వ డివిజన్ లోని పలు సమస్యలు పరిష్కరించాలని డివిజన్ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం, డివిజన్ అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, యుగంధర్ రెడ్డి, వెంకట్రావు, సుబ్బు, శివ కుమార్ యాదవ్, పవన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయండి

-భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశం...
-భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి



కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈనెల 22వ తేదీన నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కొరకై ఆదివారం కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలతో సన్నాక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్రలకు మండలంలోని అన్ని గ్రామాల నుండి హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ యాత్రతో హిందూ ఐక్యత చాటాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు ఎడమల వినోద్ రెడ్డి గాంధారి శ్రీనివాస్ కాసోజి ప్రతాప్ దండిక లింగం కథలాపూర్ మహేష్ పాలెపు నరేష్ నరెడ్ల రవి గంగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం కార్యవర్గ ఎన్నికకు ఆహ్వానం

-ప్రజా గాయకులు అష్ట దిగంబర్





ముధోల్, మే18 (వుదయం ప్రతినిధి) టీఆర్జెకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రములో గల మండలం నియోజకవర్గ స్థాయి కమీటీలకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా అధ్యక్షులు ఎట్టెం రజిత మరియు అష్ట దిగంబర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముధోల్ లో జరిగే ఈ సమావేశంలో మండలం అలాగే నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తారని ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ కళాకారులందరు ఎక్కువ మొత్తంలో వచ్చి మరుగున పడుతున్న జానపద కళలను కాపాడుకోవాలని, నియోజకవర్గ స్థాయి ఎన్నికల అనంతరం రాష్ట్ర వర్గ ఎన్నికలు ఉంటాయని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి శాస్త్రీయ నృత్యం, కోలాటం, జానపదం, చిందు, యక్షగానం, పౌరాణికంతో పాటుగా వివిధ రకాల కళాకారులు పాలొగొనున్నారని తెలియజేసారు. అనంతరం జిల్లా స్థాయిలో జరిగే జానపద జాతరలో ప్రతీ కళాకారులు పాల్గొనవలసి ఉంటుందని పిలుపునిచ్చారు.

# విగ్రహా ప్రతిష్టకు ముస్తాబైన పంచముఖ ఆంజనేయ స్వామిలి

-లిగురూజీ ఉమేష్ స్వామిలి





హుస్నాబాద్ : చిగురుమామిడి మే 18 (వుదయం ప్రతినిధి) విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం. 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం. ఈనెల 23న విగ్రహ ప్రతిష్ట. కోటి 50లక్షల రూపాయలతో అన్ని హంగులతో ఆలయ నిర్మాణం మరో కొండగట్టుగా దిన దిన అభివృద్ధి చెందుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం శ్రీగురూజీ ఉమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చిగురుమామిడి:కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఆలయ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ శ్రీ శ్రీ గురుజీ హుమేష్ స్వామీజీ తెలిపారు. ఆదివారం గురూజీ ఉమేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా చాలా అరుదైన నాగసర్ప పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈనెల 23న ప్రతిష్టించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దాదాపు కోటి 50లక్షల రూపాయలతో రాతి శిలలతో అన్ని హంగులతో భక్తులు మెచ్చే విధంగా అందంగా నిర్మించారు. 2015వ సంవత్సరంలో చిగురుమామిడి,సుందరగిరి గ్రామాల శివారు మధ్యలో గల పాంబండపై ఈ పంచముఖ ఆంజనేయస్వామి స్వయంభుగా వెలిసినట్లు చెప్పారు. 10సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతుందని స్వామీజీ వివరించారు. ఈనెల 20న ఉత్సవమూర్తుల గ్రామ ఊరేగింపు,21న గోపూజ, పుణ్య వాచనము,దీక్ష స్వీకరణ, అగ్ని ప్రతిష్ట, హోమాలు,సాయంత్రం జలదివాసం,22న గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయం వద్ద 11గంటలకు శ్రీ సువర్చల సహిత ఆంజనేయస్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఈనెల 23న శుక్రవారం ఉదయం యాగశాలలో నిత్య ఆరాధనలు మహా పూర్ణహుతి, ఆలయ ప్రతిష్ట లో విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్రస్వామి శాంతి కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయంలో మరికొన్ని దేవుళ్ళ విగ్రహాలను ప్రతిష్టిచ్చేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతినెల ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి షష్టిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని స్వామి వారు గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే భక్తులు ధన రూపేనా,వస్తు రూపేనా అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

# కాసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కె టీ అర్



కుత్బుల్లాపూర్, మే 18,(వుదయం ప్రతినిధి),తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, బిఅర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. కె టీ అర్ కాసాని వీరేష్ ముదిరాజ్ ను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తదితరులు పాలుగొన్నారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సాయిని ప్రసాద్ నేత



జన్నారం, మే 17(వుదయం విలేకరి) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఎస్ సి టి చైర్మన్ సాయిని ప్రసాద్ నేత మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్ ను కూడా పలువురు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసారు. శనివారం రోజున సాయిని ప్రసాద్ నేత జన్మదిన సందర్భంగా వారిని కలవడంతో వారిరువురూ సాయిని ప్రసాద్ నేతతో కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేతను రామన్న ప్రజల పక్షాన పనిచేయాలని,పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కేటీఆర్ సూచించారు.


# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ స్వాతి



మధిర మే 18 (వుదయం ప్రతినిధి) మధిర డిపో బస్సు నెం ?????????????????? ఎక్స్ ప్రెస్ బస్సు మధిర నుండి ఖమ్మం కు వెళ్తుండగా ఒక ప్రయాణికుడు పేరు ఎస్ కె.సుభాని వయస్సు 26 సంవత్సరాలు మధిర చెందిన వ్యక్తి. మధిర నుండి ఖమ్మం కు ప్రయాణం చేస్తూ తన బ్యాగ్ ను కూర్చున్న సీట్ లో మర్చిపోయి బస్సును ఇల్లందు క్రాస్ రోడ్ లో దిగి వెళ్ళినారు. బస్సు బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో బ్యాగ్ ఉండడం గమనించిన ఆ బస్సు కండక్టర్ ఈ స్వాతి, ఈ ????????????, డ్రైవర్ టిఎస్ రావు,ఈ ????????????బ్యాగ్ ను చెక్ చేయగా బ్యాగులు 20.000 నగదు వున్నది. బ్యాగ్ లో మొబైల్ నెంబర్ ద్వారా వెంటనే ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వగ ప్రయాణికుడు ఇల్లందు క్రాస్ రోడ్ కి వచ్చి బ్యాగ్ ను తీసుకోవడం జరిగింది. ప్రయాణికుల సమక్షంలో ప్రయాణికుడికి తన బ్యాగ్ ను అందజేయడం జరిగింది.

పోయిన బ్యాగ్ ని తిరిగి అందజేసినందుకు కండక్టర్, డ్రైవర్ కి గౌరవ డిపో మేనేజర్కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# మృతుడి కుటుంబానికి బిజెపి నేత చేయుత



జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల సౌదీ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ నిరుపేద కుటుంబానికి బీజేవైఎం జిల్లా నాయకుడు చేయుత ను అందించారు బిజెపి నేత తిరుమల ప్రమోద్ గౌడ్ సోషల్ మీడియాలో బూట్ల రాజేందర్ కుటుంబ పరిస్థితుల గురించి పోస్ట్ చేసి తన మిత్ర బృందం ద్వారా పోగు చేసిన 5 వేల 6 వందల రూపాయలను ఆదివారం మృతుడు రాజేందర్ భార్య పిల్లలకు అందజేశారు భవిష్యత్తులో మృతుని ఇద్దరు పిల్లలకు విద్యాపరంగా కావాల్సిన పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అందజేస్తానని ప్రమోద్ పేర్కొన్నారు ఈ సందర్భంగా రాజేందర్ కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు తిరుమల ప్రమోద్ గౌడ్ సామాజిక స్పృహ ఉదారత భావాన్ని అభినందించారు ఈకార్యక్రమంలో బూట్ల తిరుపతి బచ్చుల నరేష్ ఆవుల నర్సింహా చారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం...



జగిత్యాల మే 18 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని జగిత్యాల పట్టణం మల్యాల పెగఢపల్లి ధర్మపురి కోడీమ్యాల కోరుట్ల కథలపూర్ మేడిపల్లి మండలాలకు చెందిన ఆ కొడుకులు కూతుర్లను కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు

# అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన మొఖిమ్



మెట్ పల్లి మే 18 (వుదయం విలేఖరి) ఆర్మూర్ పట్టణంలో ప్రైమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూమేశ్వర్ అనే వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమని ఎనుగందుల ఉదయ్ కుమార్ మీ సంప్రదించగా మెట్పల్లి పట్టణ బిస్లరీ వాటర్ డీలర్ అబ్దుల్ మొఖిమ్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణ బ్లడ్ బ్యాంకు కు వెళ్లి రక్త దానం చేశారు ఆదివారం ఉదయం ఆర్మూర్ దగ్గర ప్రైవేట్ బస్సు బండి ఢీకొనగా నిజామాబాద్ జిల్లా శెట్పల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్ అనే వ్యక్తి కాళ్లు నాలుగు చోట్ల విలువగా ఆర్మూర్ పట్టణంలోని ప్రైమ్ ఆశా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చగా అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ నాలుగు యూనిట్ల రక్తం ఎక్కించారని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఆర్మూర్లో రెండు యూనిట్లు రక్తం దొరకగా మిగతా రెండు యూనిట్ల కోసం మెట్పల్లి పట్టణానికి చెందిన ఉదయ్ కుమార్ నీ సంప్రదించగా మెట్పల్లి పట్టణంలో ఇద్దరు ఏ పాజిటివ్ డోనట్స్ తో రక్తం ఇప్పించడం జరిగింది అనుకోని ప్రమాదం వల్ల గాయపడిన భూమేశ్వర్ తొందరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన అబ్దుల్ మొఖిమ్ నీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు రోగి బంధువులు స్నేహితులు అభినందించారు

# ఉర్దూ భాషపై అవగాహన పెంపునకు ఐట క్యాంప్



కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐట) ఆధ్వర్యంలో సమ్మర్ సెలవులలో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం ప్రత్యేక ఉర్దూ భాషా శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరం 20 రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో సుమారు 40 నుండి 50 మంది విద్యార్థులు హాజరయ్యారు పిల్లలకు ఉర్దూ చదవడం రాయడం నేర్పించేలా ఈ శిక్షణా శిబిరం రూపొందించబడిందని సాయంత్రం సమయంలో విద్యార్థులకు అల్పాహారం (స్నాక్స్) కూడా అందజేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సియాసత్ దినపత్రిక ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ సలీం ఫరూకీ "ఆసాన్ ఉర్దూ" పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఆంధ్రప్రభ ఆర్ సి మహమ్మద్ ముబీన్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే భాషలపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు దేశంలోని వివిధ భాషలలో ప్రావీణ్యం సాధించవచ్చని తెలిపారు ఉర్దూ భాష భారతదేశంలో విస్తృతంగా మాట్లాడే భాషగా మాత్రమే కాకుండా చారిత్రక విషయాలు ఇస్లామిక్ సాహిత్యం వంటి అనేక రంగాలలో గ్రంథాలుగా ఉందని పేర్కొన్నారు అలాగే ఉర్దూ భాషకు కులం మతం అనే భేదాలు ఉండవని ఇది సామాజిక సమగ్రతకు సహకరిస్తుందని తెలిపారు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలు పిల్లలకు భాషపై ఆసక్తిని పెంచి సమాజంపై అవగాహనను కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి క్యాంపులకు ప్రోత్సహించి భాగస్వామ్యం చేయాలన్నారు ఈ శిబిరాన్ని ఉచితంగా నిర్వహిస్తున్న ఐట కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ అలీ ఐట జనరల్ సెక్రెటరీ ఫసి ఉద్దీన్ షకిల్ మోమిన్ హమీదుల్ల ఖాన్ సఫీ జైన్ ఉల్ ఆబిదిన్ ఆసిఫ్ ఖాన్ ఉపాధ్యాయురాలు ఆర్షియా సుల్తానా నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రశంసించారు ఈకార్యక్రమంలో మహమ్మద్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ఎస్ విక్ రెడ్డి మొట్టమొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

అవ్వ తాత మాజీ ఎంపీపీ శ్యామ రాజారెడ్డి



(గద్వాల మే 18 వుదయం ప్రతినిధి ) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంనీకి చెందిన సీనియర్ సీడ్ ఆర్గనైజర్ సౌజన్య భరత్ రెడ్డి దంపతుల మొట్టమొదటి ముద్దుల కుమారుడు 11వ నెల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర్ స్వామి ఆశీస్సులతో ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎస్ విక్ రెడ్డికి అవ్వ తాతలు శుభాశీస్సులు దీర్ఘాయుష్మాన్ భవ! మొట్టమొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నేతలు.



మెట్ పల్లి మే 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ శ్రీ వాసవి కళ్యాణ పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణ నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా అధ్యక్షులు బోరం సంజీవ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సుద్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ జాయింట్ సెక్రటరీ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అప్రోజ్ భాశెట్టి హరీష్ ఎండి సోహెల్ లను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మైలార్పు రాంబాబు సార్ వాళ్ళతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్మి రవికుమార్ కోశాధికారి దంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ వాసవి సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ కుమార్ విద్యా కమిటీ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్ బండారి శివ బండారి ప్రసాద్ చిలమంతుల శివ తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి.


## –టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



కోరుట్ల మే 18 (వుదయం ప్రతినిధి) పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు ఆదివారం కోరుట్ల పట్టణ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హాజరయ్యారు ఈ సమావేశంలో డివిజన్ లోని పలువురు పెన్షనర్లు తమ ఇబ్బందులను వినిపించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొంది పది మాసాలు దాటినా విరమణ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు పిల్లల వివాహాలు ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం సతమతమవుతున్న పరిస్థితి ఉందన్నారు ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందడం లేదని పెండింగులో ఉన్న డిఏ లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు ఈసమావేశంలో టిపిసిఏ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య కోరుట్ల మేడి పల్లి కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు

# మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన పోకల దేవదాస్

## హైదరాబాదు నుండి చిట్యాల కు సిటీ బస్సుల పునరుద్ధరణ



చిట్యాల మే 18(వూదయం ప్రతినిధి)బీ ప్రజల సౌకర్యార్థం దిలు సుక్ నగర్ డిపో సంబంధించి బస్సులను హైదరాబాదు నుండి చిట్యాల వరకు నడిపిస్తుండగా ఆదివారం నాడు నల్గొండ జిల్లా రీజినల్ ఆర్టీసీ అధికారులు చిట్యాల బస్టాండ్ లో దిల్సుక్నగర్ డిపోకు సంబంధించిన బస్సులను ఆపి డ్రైవర్లను ఎస్ఆర్ షీట్లను తీసుకొని ఇబ్బంది పెట్టడం జరిగింది. ఈ విషయంను జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆర్టీసీ నల్గొండ రీజినల్ అధికారి జాన్ రెడ్డి మాట్లాడి హైదరాబాదు నుండి వచ్చే బస్సులను యధావిధిగా నడిపించాలని ఎలాంటి అసౌకర్యానికి గురి చేయవద్దని అధికారులకు ఆదేశించడం జరిగింది. బస్సులను పునరుద్ధరించి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన శాసనసభ్యులు వీరేశం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామా కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గట్టు మండల కేంద్రంలో పలు వివాహా వేడుకల్లో హాజరైన గట్టు గ్రామ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి యు సి బ్రదర్స్



గద్వాల వేం 18 (వుదయం ప్రతినిధి) : గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల కేంద్రంలో సంత బజార్ తిమ్మప్ప స్వామి దేవాలయం నందు పలు వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన గట్టు స్థానిక మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి.యు సి బ్రదర్స్ వేడుకల్లో పాల్గొన్నా వారు శివారెడ్డి టి శంకరయ్య బోయ దేవన్న కిరాణం అయ్యప్ప మూర్తి కున్న నర్సింలు కమ్మరి మోనయ్య రుకుందు యు గోవిందు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లదే..

జోగులాంబ గద్వాల మే 17 : జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లపై ఉందని జిల్లా కలెక్టర్ బీయం సంతోష్ అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో డీలర్లకు ఈ–పోస్ యంత్రాల పంపిణీలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నకిలీ విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తుండటంతో, వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనల మేరకు రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారన్నారు.జిల్లాలో రైతులు ఎన్నో ఆశలతో పత్తి సాగు చేస్తారని, నకిలీ విత్తనాల వలన వారి శ్రమ వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించకుండ నాణ్యమైన ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ

## మాముళ్ల మత్తులో పట్నం టౌన్ ప్లానింగ్ అధికారులు

## అక్రమ నిర్మాణాలను పట్టించుకోని వైనం

## మెట్రో వాటర్ లైన్ నిబంధనలకు వ్యతిరేకంగా వాటర్ లైన్‌కు అనుకొని నిర్మించిన ఎన్ఆర్ ఫంక్షన్ హాల్

## ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నిర్మించారని ఆరోపణ

ఇబ్రహీంపట్నం, మే 18 (వుదయం ప్రతినిధి) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యపు నీడలో కోట్టుమిట్టాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా అక్రమ కట్టడాలు నిర్మించిన పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఎలాంటి అనుమతులు లేకుండా, కమర్షియల్ గా నిర్మాణం అయిన ఆ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల ఇబ్రహీంపట్నం టౌన్ ప్లానిం గ్ అధికారుల పని తీరు అద్దం పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



నిబందనలకు వ్యతిరేకంగా మెట్రో వాటర్ లైన్ అనుకొని నిర్మించిన ఎన్ఆర్ ఫంక్షన్ హాల్



గుట్టను తొలగించి అక్రమంగా నిర్మించిన ఎన్ఆర్ ఫంక్షన్ హాల్

### మాముళ్ల మత్తులో పట్నం టౌన్ ప్లానింగ్ అధికారులు

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పేద వాడు అనుమతులు లేకుండా 60 గజల స్థలం ఇళ్లు కట్టుకుంటే వాటిని కూల్చడానికి వెళ్లే టౌన్ ప్లానింగ్ అధికారులు సంవత్సర కాలంగా ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఎలాంటి అనుతులు లేకుండా నిర్మాణం అవుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకో లేదని ఇప్పుడు అందులో శుభకార్యలు జరుగుతున్న అందులో యజమాని లక్షలు గడిస్తున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని మున్సిపాలిటీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### మెట్రో వాటర్ లైన్ నిబందనలకు వ్యతిరేకంగా నిర్మించిన ఎన్ఆర్ ఫంక్షన్ హాల్

మెట్రో వాటర్ లైన్ బైపాస్ రోడ్డు నుంచి నిర్మాణమై ఉంది. ఈ వాటర్ లైన్‌కు సుమారుగా 50 మీటర్ల దూరంలో ఏ నిర్మాణం చేయరాదని ఒక వేళ చేస్తే నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన నిర్మాణాలుకూల్చిస్తే గతంలో మైట్రో వాటర్ లైన్ అధికారులు ప్రకటించారు. ఈ నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వాటర్ లైన్‌కు అనుకోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నిర్మించారు. అయిన ఇటు మున్సిపాలిటీ అధికారులు కానీ అటు వాటర్ లైన్ అధికారులు కానీ ఎలాంటి చర్య తీసుకోక పోవడం అధికారుల పని తీరుకు అద్దం పడుతుంది.

### ప్రభుత్వ భూమి కబ్జా – ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నిర్మాణం

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 368 లో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి మొత్తం గుట్టల ప్రాంతంలో ఉంది. ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఈ ప్రభుత్వ భూమి పక్కనే వెంచర్‌లో నిర్మాణమైంది. వెంచర్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిగా ఉన్న గుట్ట ప్రాంతాన్ని తొలచి కబ్జా చేసి ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ భూమి ఎంత కబ్జా జరిగిందో అధికారులు తేల్చాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు ఈ ఫంక్షన్ హాల్‌లో వెంచర్‌కు సంబందించిన భూమి (ప్లాట్లు) ఎన్ని ఉన్నాయో ప్రభుత్వ భూమి ఎంత ఉందో అధికారులే తేల్చాలి . పూర్తి వివరాలు త్వరలో వుదయం పత్రికలో ప్రచురిస్తాం.

# మద్యం మత్తులో వాహనదారులపై దాడి.!

## - ఉదయం 5గంటలకే మద్యం షాపుల అమ్మకాలు

## - సమయపాలన పాటించని మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్



వరంగల్, మే 18(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ తూర్పు, దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ ముందు ఉన్న సాయిబాబ టెంపుల్ లో పనిచేస్తున్న పూజారి, ఈ రోజు ఉదయం 8గంటల సమయంలో, తన ద్విచక్ర వాహనం మీద గుడికి వెళ్తున్న క్రమంలో, సీకేఎం కళాశాల వద్ద, లక్ష్మీపురంకు చెందిన వ్యక్తి, మద్యం మత్తులో పూజారి వాహనం ఆపి, పూజారిపై దాడికి పాల్పడి, తన సెల్ ఫోన్ లాక్కొని పగులగొట్టిన తీరు, గొడవను గమనించిన స్థానికులు యువకుడిని ఆపి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

మద్యానికి బానిసై రోడ్ల మీదకు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉదయం 5గంటలకే మద్యం షాపుల అమ్మకాలు?

యేడాది నుండి బార్ షాపులపై ఒక్క రైడ్ లేదు.. పట్టించుకొని ఎక్సైజ్ అధికారులు, పోలీసులు?..

ఉదయాన్నే 5గంటలకు బార్ షాపులు ఓపెన్ చేసి యదేచ్ఛగా మందు అమ్మడం, మద్యం మత్తులో యువకులు రోడ్ల మీద వెళ్ళే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదయాన్నే ఓపెన్ చేసే బార్ షాపులపై గత కొన్ని రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకొని పోలీసులు. ఉదయాన్నే మద్యం అమ్మకాలు సాగిస్తున్న బార్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి / మే 18 వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ఏకే లాండ్స్ అండ్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాములు యాదిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి బాలగంగాధర్ రెడ్డి హాజరయ్యారు మరియు విద్యార్థులు మహేష్ కృష్ణ, కుమార్ రెడ్డి , ఈసాక్ మురళి, కంది వెంకట్ రాంరెడ్డి , మరియు సుమిత, అలివేల, విజయలక్ష్మి విజయ , ముంతాజ్, రాజయ్య ,శ్రీశైలం , అంజిరెడ్డి మదార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి,పిఎంపీ నూతన కార్యవర్గం ఎన్నిక



ధర్మపురి మే 18(వుదయం విలేకరి): ధర్మపురి మండల ఆర్ఎంపీ , పిఎంపి అధ్యక్షుడు గా ధర్మపురి పట్టణానికి చెందిన వేముల నరేష్ ఎన్నికయ్యారు.ఆదివారం స్థానిక ఆర్ఎంపీ,పిఎంపి భవనంలో జిల్లా అధ్యక్షుడు అలనేని రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కోశధికారి కంది చంద్రశేఖర్ రావు,జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అకుల నాగరాజు ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడు గా వేముల నరేష్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా ఒడ్డెటి నరేష్, కోశాధికారిగా కడారి గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గురుతర బాధ్యతలు అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ ఎంపీ,పిఎంపీ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సభ్యులు నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన నాయిని విశాల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్.!

## - ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్యమంత్రి సలహాదారు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యేలు

## - విశాల్ జ్ఞాపకాలను సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరిస్తున్న నాయిని : వేం నరేందర్ రెడ్డి

హనుమకొండ, మే 18(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ స్టేడియం లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు స్వర్గీయ నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "నాయిని టి౹10 లీగ్ సీజన్ ౹ 2" క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ డా.రామచంద్ర నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి ,టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ లతో కలసి ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు 2015 లో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి జ్ఞాపకాలను తన మనసులో ఉంచుకుని, ప్రజలు కూడా విశాల్ అంటే ఎవరో వారి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరేలా చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రధానంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా విశ్వవిద్యాలయం స్థాపించిన అన్ని క్రీడలను అభ్యసించేలా చూస్తున్నారని,గతపాలకుల పాలనలో కుంటుపడిన గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు.దేశంలోనే గొప్ప క్రీడలన్నింటినీ కూడా,ప్రతి వారం,నెలలో ఏదో ఒక క్రీడా జరిగేలా చూస్తున్నామని అన్నారు. క్రికెట్ తో



పాటుగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు కబడ్డీ, వాలి బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ లాంటి అథ్లెటిక్ క్రీడాలను ఏర్పాటు చేసుకుని క్షేత్ర స్థాయిలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు భవిష్యత్ క్రీడలను మరింత అభివృద్ధి చేసేలా ఈ ప్రభుత్వం బాధ్యతలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి దూరదృష్టిలో ఇటీవలే ప్రపంచ సుందరీమణులు పోటీలను ఏ విధంగానైతే ఘనంగా నిర్వహించుకున్నామో 2030 నాటికి ఒలింపిక్ లను కూడా తెలంగాణలో నిర్వహించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నాయిని విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు నాయిని విశాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## బిజినెస్

### తుర్కియే బ్రాండ్స్ అమ్మకాలను నిలిపివేసిన మింత్ర, అజియో




ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట 'బాయ్‌కాట్ తుర్కియే' ట్రెండ్ అవుతోంది. ఆ దేశ వస్తువులను భారత్‌లో నిషేధించాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ వ్యాపారులు తుర్కియేతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు వ్యాపారులు తుర్కియే యాపిల్స్, ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలు మింత్ర అజియో వచ్చి చేరాయి. తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తుర్కియేకి చెందిన వస్త్ర బ్రాండ్లను తొలగించాయి. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్రా తెలిపింది. రిలయన్స్‌కు చెందిన ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ అజియో కూడా తుర్కియేకి చెందిన ప్రముఖ వస్త్ర బ్రాండ్లయిన కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి వాటి అమ్మకాలను తమ సైట్‌లో నిలిపివేసింది. అంతేకాకుండా, తుర్కియేలో తమ సంస్థ కార్యకలాపాలను కూడా మూసివేసినట్లు రిలయన్స్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.

### కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన



దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# ఇలా చేస్తే ఇంటి విలువ తగ్గుతుంది

హైదరాబాద్‌లో ఓ హైరైజ్ అపార్ట్‌మెంటది. దాదాపు పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసి.. నివాసిత సంఘానికి అప్పగించేసింది నిర్మాణ సంస్థ. రెండు మూడేళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే ఒకరిద్దరు ప్రతికూల సభ్యులతో నివాసిత సంఘం సర్వనాశనమైంది. పదేళ్ల క్రితం డెవలపర్ వసూలు చేసిన రూ.3.2 కోట్ల కార్పస్ ఫండ్.. ప్రస్తుతం వడ్డీతో సహా కలిపి రూ.4-5 కోట్ల వరకుంది. ఏం లాభం ప్రాజెక్ట్ నిర్వహణ చేసుకునే స్థితిలో అసోసియేషన్ లేదు. మధ్యలో ఓసారి కమ్యూనిటీ బాధ్యతలు చేపట్టేందుకు మహిళా సభ్యులు ధైర్యంగా ముందుకొస్తే.. వాళ్ల మీద లేనిపోని పోలీసు కేసులు పెట్టడంతో మనకొచ్చిన గొడవెందుకులే అని వాళ్లూ వెనుదిరిగారు. ఫలితంగా ఆ అపార్ట్‌మెంట్ రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి బోసిపోయింది. దీంతో ప్రస్తుతం అక్కడ అపార్ట్‌మెంట్ ధర చ.అ.కు రూ.5 వేలు ఉంటే.. ఈ ప్రాజెక్ట్‌లో మాత్రం రూ.3,500లకు మించి పలకట్లేదు. రెసిడెన్షియల్ అసోసియేషన్లలో ఒకరిద్దరు సభ్యులతో కలిగే నష్టాలకు ఇదొక ఉదాహరణ మాత్రమే. నగరంలోని కమ్యూనిటీ అసోసియేషన్ల లో 50 శాతం వరకు ఇలాంటివే ఉంటాయంటే ఆశ్చర్యం లేదు. వార్షిక నిర్వహణ బాధ్యత నివాసిత సంఘాలదే అన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తే.. తగ్గేది మనం ఉండే ఇంటి విలువే.



**ప్రతీది బిల్డరే చేయాలంటే ఎలా?**

ప్రతి ఒక్కరూ కష్టపడినే సొమ్ముతోనే ఇల్లు కొనుక్కుంటారు. పండుగలకు, ప్రత్యేక సందర్భాలలో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోమా? నాలుగైదేండ్లకు ఒకసారి రంగులు వేసుకోవటం, పగుళ్లు వచ్చినా, డ్రైనేజీ, బోర్, లిఫ్ట్ వంటి వాటిల్లో సమస్యలొస్తే రిపేరు చేసుకోమా? అలాగే అపార్ట్‌మెంట్లలో ఉండే వాళ్లూ అంతే అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి చేసుకోవాలే తప్ప.. ప్రాజెక్ట్‌లో ఏ నిర్వహణ పనులైనా బిల్డరే చేయించాలని పట్టుబడుతూ కూర్చుంటే పాడైపోయేది మీరు ఉండే ఇళ్లేనని గుర్తుంచుకోండి. నిర్వహణ వ్యయాన్ని కార్పస్ ఫండ్ నుంచి ఖర్చు పెట్టుకోవాలే గానీ అన్నింటికీ బిల్డరే చేయాలని కూర్చుంటే మూర?త్వమే అవుతుంది. ఎవరి ప్రాపర్టీని వాళ్లే కాపాడుకోవాలి.

**పైన పటారం.. లోన లొటారం..**

'పైన పటారం లోన లొటారం' అన్న చందంగా.. భవనం బయట నుంచి చూస్తే రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి వికారంగా కనిపిస్తుంటుంది గానీ అదే అపార్ట్‌మెంట్ లోపలికి వెళ్లి చూస్తే మాత్రం అందమైన ఇంటీరియర్‌తో లగ్జరీగా బాగుంటుంది. అయినా ఏం లాభం బయటి నిర్మాణం అంద విహీనంగా కనిపిస్తుంటే ఇంటి విలువ తగ్గుతుంది. పాజిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులనే ఎన్నుకొని ప్రాజెక్ట్‌ను అభివృద్ధి పరుచుకోవాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు.

**నివాసిత సంఘానికి సప్త సూత్రాలు!**

పాజిటివ్ మైండ్ ఉన్న వాళ్లనే అధ్యక్షులుగా ఎన్నుకోవాలి. నిర్వహణ కోసం వారిని ప్రోత్సహించాలి. వాళ్ల పనులకు అడ్డుపడుతూ, లోపాలను ఎంచకూడదు. ఇదేమీ వేతనం వచ్చే పదవి కాదు. సామాజిక సేవ లాంటిదే. అలాంటప్పుడు వాళ్ల పనులు వదిలేసి మన ప్రాజెక్ట్ బాగుండాలని, అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ముందుకొస్తే లేనిపో ని మాటలతో, అభాండాలను వేయకూడదు. ప్రతి అసోసియేషన్‌లో 2 శాతం నెగిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులుంటారు. వాళ్లను వదిలేసి మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయాలను తీసుకోవాలి. ఒకరిద్దరు సభ్యుల చెప్పుడు మాటలు విని తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు. కమ్యూనిటీ అంతా ఒక కుటుంబంలా ఉంటే.. ఆనందం, ఆరోగ్యంతో పాటు బయటి వాళ్లలో కమ్యూనిటీ పట్ల మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. దీంతో ప్రాజెక్ట్ విలువ పెరుగుతుంది. పిల్లలు ఉంటే వీకెండ్స్, సెలవు రోజుల్లో ఆటలు, సాంస్కృతిక పోటీల వంటివి నిర్వహించాలి. పెద్దల కోసం తీర్థయాత్రలు, వన భోజనాల వంటివి ఏర్పాటు చేయాలి. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలను క్రమం తప్పకుండా చెక్ చేపించాలి. పార్క్, గ్రీనరీ, లిఫ్ట్, జనరేటర్ వంటి వసతులను నిర్వహణ చేసుకోవాలి. ఇందుకోసం అయ్యే వ్యయాలను సభ్యులు అందరూ కలిసి పంచుకోవాలి.

# జెన్సోల్‌లో మరో వికెట్ డౌన్.. సీఎఫ్ఓ రాజీనామా

**దిల్లీ:** జెన్సోల్ ఇంజనీరింగ్‌లో మరో కీలక వికెట్ పడింది. కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జబీర్మహెంది మొహమ్మద్రాజా అగా తన పదవికి రాజీనామా చేశారు. తక్షణమే తన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. కంపెనీ ప్రమోటర్లు అన్‌మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీ తమ పదవులకు రాజీనామా చేసిన కొన్ని రోజులకే తాజా పరిణామం చోటుచేసుకుంది. విద్యుత్తు వాహనాల కొనుగోళ్ల కోసం కంపెనీ పేరిట తీసుకున్న రుణాలను, సొంత అవసరాలకు ఉపయోగించుకున్నారనే ఆరోపణలపై ప్రమోటర్లపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో వివిధ నియంత్రణ సంస్థలు విచారణ జరుపుతున్నాయి. దీంతో ప్రమోటర్లు తమ పదవుల నుంచి వైదొలిగారు. ప్రస్తుత పరిస్థితుల్లో తన విధులు నిర్వర్తించడానికి శారీరక, మానసిక ఆరోగ్యం సహకరించడం లేదని పేర్కొంటూ సీఎఫ్ఓ కూడా వైదొలిగారు. మరోవైపు జెన్సోల్ ఇంజినీరింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటూ వచ్చిన ఆ కంపెనీ షేర్లు.. మళ్లీ రాణిస్తుండడం గమనార్హం. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత గడిచిన రెండు-మూడు వారాల పాటు వరుసగా లోయర్ సర్క్యూట్‌లను తాకిన ఆ కంపెనీ షేరు.. గడిచిన నాలుగు రోజులుగా అప్పర్ సర్క్యూట్ వద్ద ముగుస్తోంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ స్టాక్ రూ.65.56 వద్ద కొనసాగుతోంది. ఆల్‌టైమ్ గరిష్ఠమైన రూ.1329తో పోలిస్తే ఇప్పటి వరకు దాదాపు 95.30 శాతం మేర విలువ క్షీణించింది.





# చరిత్రకు అడుగు దూరంలో కోహ్లీ..

# డాషింగ్ ఓపెనర్ రికార్డు గల్లంతు!

ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగిపోతున్న విరాట్ కోహ్లీ చరిత్రకు అడుగుదూరంలో నిలిచాడు. ఈ ఎడిషన్‌లో ఇప్పటికే 7 హాఫ్ సెంచరీతో గర్జించిన విరాట్.. మరో ఒక ఫిఫ్టీ సాధించాడంటే ఈ లీగ్‌లో 'ఆల్‌టైమ్ రికార్డు' బద్దలు కొడుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 62 అర్ధ శతకాలు ఉన్నాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ రన్ మెషీన్ మరొకసారి బ్యాటు ఝులిపించి యాభైకి చేరువైతే డేవిడ్ వార్నర్ ను అధిగమిస్తాడు. ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లలో కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. 2016లో నాలుగు సెంచరీలో రికార్డులు నెలకొల్పిన విరాట్.. ప్రస్తుతం అర్ధ శతకాలతోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం అతడు 62 ఫిఫ్టీలతో డేవిడ్ వార్నర్‌తో సమానంగా ఉన్నాడు. ఆసీస్ ఓపెనర్ ఐపీఎల్‌కు దూరం కావడంతో అతడి రికార్డును బ్రేక్ చేసే సువర్ణావకాశం కోహ్లీకి రానుంది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతాపై కింగ్ కోహ్లీ ఈ రికార్డు బ్రేక్ చేయాలని యావత్ ఆర్సీబీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వార్నర్ 184 ఇన్నింగ్స్‌ల్లో 62 ఫిఫ్టీలు బాదగా.. కోహ్లీ 255 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. ఇక పంజాబ్ కింగ్స్ మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ 51 హాఫ్ సెంచరీతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిమానులు ముద్దుగా గబ్బర్‌గా పిలుచుకునే ధావన్ 221 ఇన్నింగ్స్‌ల్లో ఇన్ని యాభైలు సాధించాడు.

**బ్రేక్ తర్వాత తొలి పోరు**




వారం రోజులకుపైగా వాయిదా పడిన ఐపీఎల్ 18వ సీజన్ లీగ్ మ్యాచ్‌లు నేటితో పునః ప్రారంభం కానున్నాయి. హిటర్ల బ్యాటింగ్ మెరుపులు.. బౌలర్ల వికెట్ సంబురాలను చూడలేకపోయిన అభిమానులు ఇక పండుగ చేసుకోనున్నారు. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ శనివారం




బెంగళూరులో ఐపీఎల్ షో టైమ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కోల్‌కతా నైట్ రైడర్స్ ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌తో మళ్లీ ఐపీఎల్ సందడి మొదలవుతుండడంతో భారీగా ఫ్యాన్స్ మైదానానికి తరలి రానున్నారు.

## స్పోర్ట్స్


### ఐపీఎల్ రీస్టార్ట్.. కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్?



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్-2025 సీజన్ తిరిగి ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం(మే 17) చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ పునఃప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ మెనేజ్‌మెంట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో అగ్రస్థానానికి ప్రమోట్ చేయాలని ఢిల్లీ మెనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఢిల్లీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 13 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. ఈ మూడు మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు విజయం సాధిస్తే.. ఎటువంటి సమీకరణాలు లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖారారు చేసుకుంటుంది. ఈ క్రమంలో రాహుల్‌ను ఓపెనర్‌గా పంపాలని హెడ్ కోచ్ హేమంగ్ బదాని, మెంటార్ కెవిన్ పీటర్సన్ నిర్ణయం తీసుకున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఫాఫ్ డుప్లెసిస్‌తో కలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను రాహుల్ ప్రారంభించే అవకాశముంది. ఈ ఏడాది సీజన్‌లో రాహుల్ 10 మ్యాచ్‌లలో ఆడాడు. కేవలం ఒక్క మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. రెండు సార్లు మూడో స్థానంలో, మిగిలిన మ్యాచ్‌లలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆరంభ మ్యాచ్‌లలో ఢిల్లీ ఇన్నింగ్స్‌ను జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డుప్లెసిస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఫ్రెజర్ మెక్ గర్క్‌ను పేలవ ఫామ్ కారణంగా ఢిల్లీ మెనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో అతడి స్థానంలో అభిషేక్ పోరెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే డుప్లెసిస్ గాయం బారిన పడడంతో కరుణ్ నాయర్ కూడా ఓపెనర్‌గా వచ్చాడు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీకి ఓపెనర్లు మాత్రం మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఇప్పుడు రాహులైనా ఢిల్లీకి మంచి ఆరంభాలను అందిస్తాడో లేదో వేచి చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

### భారత్‌పై తొలి మ్యాచ్.. విండీస్ 'మిస్టర్ కూల్ కెప్టెన్' ఇతడే..!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌కోసం అన్ని జట్లు సన్నద్ధమవుతున్నాయి. జూన్‌లో మొదలుకాబోయే నూతన ఎడిషన్‌కు కొత్త సారథులను ప్రకటిస్తున్నాయి. తాజాగా వెస్టిండీస్ సెలెక్టర్లు రోస్టన్ ఛేజ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. మార్చిలో క్రెగ్ బ్రాత్‌వైట్ రాజీనామా చేయడంతో ఆల్‌రౌండర్ అయిన రోస్టన్‌కు శనివారం పగ్గాలు అప్పగించింది విండీస్ బోర్డు. 33 ఏళ్ల రోస్టన్ రెండేళ్లుగా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆస్ట్రేలియా సిరీస్‌తో రోస్టన్‌కు తొలి సవాల్ ఎదురుకానుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆసీస్‌కు కూడా ఇదే మొదటి సిరీస్. బ్రాత్‌వైట్ మార్చిలో టెస్టు సారథిగా తప్పుకున్నాడు. దాంతో, కొత్త కెప్టెన్ కోసం పలువురి పేర్లను



జొమెల్ వారికన్ అతడికి డిప్యూటీగా ఎంపికయ్యాడు.

పరిశీలించారు. జాన్ క్యాంప్‌బెల్, జొషువా డిసిల్వా, జస్టిన్ గ్రీవ్స్.. ఇలా పేర్లను పరిశీలించారు. ప్రస్తుతం వన్డే, టీ20లకు కెప్టెన్‌గా కొనసాగుతున్న షై హోప్ ను కూడా సంప్రదించారట. కానీ, అతడు రెండు ఫార్మాట్లపై దృష్టి సారించేందుకే మొగ్గు చూపడంతో చివరకు రోస్టన్‌కు బాధ్యతలు అప్పగించారు. స్పిన్నర్, టెయిలెండర్ బ్యాటర్ అయిన



# రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు

## మంచు విష్ణు సంచలన కామెంట్స్



గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్. ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అని అన్నాను అని మంచు విష్ణు తెలిపాడు ..మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్ కదా . అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే అని అతనితో చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను అని మంచు విష్ణు అన్నారు. తన తండ్రి సంతోషమే తనకు ముఖ్యమని.. ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ ఆయనకు చెడ్డపేరు తీసుకురాకూడదని మంచు విష్ణు అన్నారు.

## చిరంజీవి- అనిల్ రావిపూడి సినిమా..

# ఎంట్రీ ఇచ్చేసిన హీరోయిన్


చిరంజీవి- అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లోకి నయనతార ఎంట్రీ ఇచ్చేశారు. ఈమేరకు తాజాగా చిత్రయూనిట్ ఒక వీడియోను షేర్ చేస్తూ స్వాగతం పలికింది. కొద్దిరోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవం జరిగింది. సాహు గారపాటి, సుష్మితా కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిరంజీవి 'రా' (రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్) ఏజెంట్‌గా కనిపించనున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. భీమ్స్ సెసిరోలియో సంగీతం అందించనున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ మూవీ 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

మీవస్త్రు%157లో నయనతార నటిస్తున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. దీనిని ధృవీకరిస్తూ నయనతారతో ఒక ఫన్నీ వీడియోను క్రియేట్ చేసి విడుదల చేశారు. జూన్‌లో ప్రారంభం కానున్న షూటింగ్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ చిత్రంతో చాలారోజుల తర్వాత నయనతర హీరోయిన్‌గా తెలుగులో మళ్లీ అడుగుపెడుతున్నారు. ఇక ఈ సినిమా కోసం అతిథి పాత్రలో వెంకటేశ్ నటించనున్నారనే వార్త ప్రచారంలో ఉంది. ఈ సినిమాప్రారంభోత్సవంలో చిరంజీవిపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి వెంకటేశ్ క్లాప్ కొట్టారు... సో.. అతిథి పాత్ర చేస్తున్నారు కాబట్టిప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొన్నారనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ విషయం గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది




## దాదా సాహెబ్ ఫాల్కే గెటప్‌లో ఎన్టీయార్ స్టిల్స్ బయటకు...

దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి అనే పేరు సెన్సేషన్ అనే పదం రెండూ చెట్టాపట్టాలేసుకుని పక్కపక్కనే నడుస్తుంటాయి. ప్రస్తుతం మహేష్‌బాబుతో సినిమాకు సంబంధించి ఒక్క వార్తా బయటకు రాకుండా సినీ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఈ సక్సెస్ ఫుల్ డైరెక్టర్... ఇటీవలే తాను తీయబోయే మహాభారతం సినిమా గురించి ఓ అప్‌డేట్‌గా హీరో నాని కి పాత్ర ఇవ్వనున్నట్టు చెప్పి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అదే క్రమంలో ఇప్పుడు మరోసారి ఆయన అంతకు మించిన సంచలనాన్ని సృష్టించారు. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను సినిమాగా సమర్పించబోతున్నానని ప్రకటించారు. అంతేకాదు ఆయన చేసిన ప్రకటనను బట్టి చూస్తుంటే ఆ సినిమాలో కథానాయకుడి పాత్రను జూ.ఎన్టీయార్ పోషించబోతున్నారని దాదాపుగా రూఢీ అయింది. నిజానికి ఇది ఆయన రెండేళ్ల నాడే చెప్పిందే అయినప్పటికీ... ముడి సరకు అంతా రెడీ అయిపోయింది... ఇక షూటింగ్ పట్టాలెక్కబోతోంది అని ఆయన ప్రకటనతో తేలిపోయింది. తాజాగా ఆయన చేసిన పోస్ట్ ఇలా ఉంది.."నేను మొదటిసారి కథ విన్నప్పుడు, అది నన్ను మరేదీ లేని విధంగా భావోద్వేగపరంగా కదిలించింది. బయోపిక్‌ను సినిమాగా తీయడం చాలా కష్టం, ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా గురించి ఊహించడం మరింత సవాలుతో కూడుకున్నది. అయితే మా అబ్బాయిలు దానికి సిద్ధంగా ఉన్నారు సగర్వంగా, మేడ్ ఇన్ ఇండియాను ప్రజంట్ చేస్తున్నాను" రాజమౌళి ఈ చిత్రాన్ని ప్రకటించి రెండు సంవత్సరాలు అయింది. అప్పుడే ఈ చిత్రానికి మేడ్ ఇన్ ఇండియా అని పేరు పెట్టారు. ఇలా రాజమౌళి పోస్ట్ చేశారో లేదో... అలా ఈ పాత్రకు ఎన్టీయార్ పోషించబోతున్నారని వార్తలు వ్యాపించాయో లేదో... అంతే... ఆధునిక సాంకేతిక యుగపు నిపుణులు తమ టాలెంట్‌కు పదును పెట్టారు. దాదా సాహెబ్ ఫాల్కే పాత్రలో యంగ్ టైగర్ ఎలా ఉంటాడు అనేదానిపై తమ ఊహలకు రూపాల్ని ఇస్తున్నారు. వారికి అత్యాధునిక ఏఐ వంటి టెక్నాలజీలు తోడయ్యాయి. దాంతో జూనియర్ ఎన్టీఆర్ దాదా గెటప్ చిత్రాలు ఇంటర్నెట్‌లో తుఫానుగా మారాయి, ఏఐ రూపొందించిన ఈ చిత్రాలలో జూనియర్ ఎన్టీఆర్ దాదాసాహెబ్ ఫాల్కే పాత్రలో ఇమిడిపోయినట్టు కనిపిస్తున్నాడు, ఖాదీ కుర్తా ధరించి, కళ్ళద్దాలు గడ్డం తో ఆకట్టుకుంటున్నాడు




## ఎన్టీఆర్ బర్త్‌డే స్పెసల్..

# థియేటర్స్‌లో 'యమదొంగ'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మోహన్ బాబు, ప్రియమణి, మమత మోహన్‌దాస్ కాంబినేషన్‌లో వచ్చిన ఐకానిక్ సోషియో ఫాంటసీ చిత్రం 'యమదొంగ' బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా ఈ చిత్రాన్ని మే 18 నుంచి రీ రిలీజ్ చేయనున్నారు. రీ రిలీజ్ కోసం టీం అమితంగా శ్రమించినట్లు తెలుస్తోంది. 'యమదొంగ'ను 8%ఖ%లో స్కాన్ చేసి, 4%ఖ% నాణ్యతకు కుదించి, అసాధారణమైన దృశ్య అనుభవాన్ని అందించేలా సిద్ధం చేశారు. ఈ అత్యాధునిక టెక్నాలజీతో అభిమానులు సినిమాను మరింత ఉన్నత నాణ్యతలో ఆస్వాదించవచ్చు. సోషల్ మీడియాలో 'యమదొంగ' రీ రిలీజ్ సందడి జోరుగా సాగుతోంది. ప్రధాన నటీమణులు ప్రియమణి, మమత మోహన్‌దాస్ షూటింగ్ రోజుల జ్ఞాపకాలను పంచుకుంటూ విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాజమౌళి దర్శకత్వ విజన్, ఎంఎం కీరవాణి సంగీతంతో 'యమదొంగ' మరోసారి తెరపై సందడి చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున రీ రిలీజ్ చేస్తున్నారు.

## 'పూరిసేతుపతి' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్‌ఎమ్ క్రేజీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతికి జోడీగా ఆమె కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, నిహారిక ఎన్‌ఎమ్ ఇటీవలే తమిళంలో 'పెరుసు' సినిమాతో నటిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూరి జగన్నాథ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌లో ఆమెకు కీలక పాత్రలో అవకాశం వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. PuriSethupathi అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నిహారిక ఎన్‌ఎమ్ సోషల్ మీడియాలో తన కంటెంట్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు ఆమె పాన్ ఇండియా సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుందనే వార్తలతో అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ఆమె నటిగా కెరీర్‌లో మరో ముఖ్యమైన అడుగు కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 2025 నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఈ సినిమాలో టబు, కన్నడ నటుడు దునియా విజయ్ కూడా ముఖ్య పాత్రల్లో నటించనున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.